JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

తెలుగు దినపత్రిక

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 22-10-2025

Medchal - Malkajgiri । Wednesday 22-10-2025

jayabherinews

సంపుటి : 02 । సంచిక : 145 । పేజీలు : 8 । వెల : 5

Vol. 02 । Issue 145 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889

call me

jayabheripaper@gmail.com



## అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్

- ప్రధాని మోదీ



2 లో

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబర్ 21:**

భారతదేశం.. ఆపరేషన్ సిందూర్ ద్వారా ధర్మాన్ని పాటించడమే కాకుండా ప్రతీకారం సైతం తీర్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. ఆయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత జరుగుతున్న రెండో దీపావళి వేడుకలు ఇవి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారని.. అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారని చెప్పారు. అందుకు ఈ ఏడాది మేలో జరిగిన ఆపరేషన్ సిందూరు ద్వారా ఇది నిరూపితమైందని ప్రధాని మోదీ వివరించారు.

## ట్రంప్ కు వ్యతిరేకంగా ఆగ్రహ జ్వాలలు

- సంస్కరణల పేరుతో సంక్షోభంలోకి..



2 లో

**జయభేరి, వాషింగ్టన్ :**

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపటి పది నెలలు కావస్తోంది. ట్రంప్ 2.0 పాలనలో తీసుకుంటున్న నిర్ణయాలన్నీ వివాదాస్పదమవుతున్నాయి. అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. వాటిని సాకారం చేసేందుకు తన పరిధి మించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. దేశ రాజకీయ దిశను ఒక్కసారిగా మార్చుతున్నాయి. ప్రధానంగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల వరద, పరిపాలనా సంస్కరణల పేరిట జరుగుతున్న భారీ ఉద్యోగాల తొలగింపులు, వలస విధానాల్లో కఠిన మార్పులు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రగిలించాయి. ఈ నేపథ్యంలో ట్రంప్‌పై అమెరికాలోనే తిరుగుబాటు మొదలైంది. అక్టోబర్ 18న దేశవ్యాప్తంగా 'నో కింగ్స్' పేరుతో జరిగిన భారీ నిరసనలు, అమెరికా ప్రజాస్వామ్యంలో ప్రజల ...



2 లో

# అభివృద్ధిలో భాగం కావాలి

- సైబర్ క్రైమ్ పెరిగింది
- మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలవాలి: రేవంత్ రెడ్డి
- పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి సీఎం హాజరు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 21**

అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని, తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి పోలీసులపై ప్రశంసలు కురిపించారు. పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని, విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనకడుగు వేయడన్నారు. ఒకవైపు నెత్తురు చెందుతున్నా, ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని.. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించు కోవడం మనందరి కర్తవ్యం అన్నారు. మనకున్న బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21కి మహోన్నత చరిత్ర ఉంది. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎందరో పోలీసులు దేశం కోసం ప్రాణ త్యాగం చేశారు. వారందరికీ పేరు పేరునా హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

2 లో

పోలీసు అమరవీరుల దినం సందర్భంగా ఆ త్యాగధనులకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుని, సమాజ భద్రతలో వారి సేవలను కొనియాడి, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో అమరులైన పలువురు పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారు అనాథలు కాదు... వారికి ప్రభుత్వం అండగా ఉన్నదని భరోసా ఇచ్చారు. అర్హులైన కుటుంబ సభ్యులకు ఉద్యోగం, ఇంటి జాగా, ఆర్థిక సహాయంతో పాటు... వారి బిడ్డల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ద్వారా వారికి నాణ్యమైన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అందిస్తామని చెప్పారు.



# పోలీసులది ఉద్యోగం కాదు.. నిస్వార్థ సేవ

పోలీసు యంత్రాంగానికి మూడో కన్నులా సీసీ కెమెరాలు పనిచేస్తాయని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రతి 55 కి. మీలకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**జయభేరి, విజయవాడ, అక్టోబరు 21:**

టెక్నాలజీ సాయంతో ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలన్నారు. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచిందని వారి సేవల్ని సీఎం చంద్రబాబు కొనియాడారు. ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుండేది, విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేనిది పోలీసులేనని

...మిగతాది 2 లో

# మీ త్యాగాలు మరువలేను



- బుల్లెట్ ద్వారా సాధించిది ఏమీ లేదు
- రాబోయే మార్చినాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం తథ్యం

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబర్ 21:**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పోలీస్ మీ త్యాగాలు మరువలేను అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ న్యూఢిల్లీలోని చాణిక్యపురి జాతీయ పోలీస్ స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన పోలీసుల అమర వీరుల సేవలను స్మరిస్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీస్ అమర వీరులను స్మరిస్తూ ప్రకటనను విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్. పోలీసు వీరులారా.. మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు. మీ ధైర్య, సాహసాలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడుస్తాం. ప్రజాస్వామ్యంలో తుపాకీ ఉండాల్సింది పోలీసుల, సైనికుల చేతుల్లోనే. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోతారన్నది చరిత్ర చాటిన సత్యం. బ్యాలెట్ ను నమ్ముకున్న వాళ్లను ప్రజాస్వామ్యవాదులంతా స్వాగతించి అక్కున చేర్చుకుంటారన్నది అక్షర సత్యం. బుల్లెట్ ద్వారా సాధించిది ఏమీ లేదు. ప్రపంచవ్యాప్తంగా బ్యాలెట్ కు, బుల్లెట్ కు మధ్య ప్రతి ఘటనలో చివరకు గెలిచింది బ్యాలెట్ మాత్రమే. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బుల్లెట్ ను వ్యతిరేకిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో, హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకంలో కొనసాగుతున్న మావోయిస్టు నిర్మూలన తుది అంకానికి చేరుకుంది. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు పశ్చాత్తాపంతో ఆయుధాలను వదిలి జన జీవన స్రవంతిలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం. రాబోయే మార్చినాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం తథ్యం.

# పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి

- లాహోర్‌లో ఎమర్జెన్సీ రెస్పాన్స్..
- భారత్‌లో దీపావళి టపాకాయలు కాలిస్తే..
- లాహోర్‌లో పడిపోయిన గాలి నాణ్యత
- ఢిల్లీ, కోల్‌కతాలోనూ పడిపోయిన గాలి నాణ్యత



**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబర్ 21:**

భారత్‌లో దీపావళికి పేల్చిన టపాసులు.. పాకిస్తాన్‌ను వణికిస్తున్నాయి. పాక్ పంజాబ్ ప్రావిన్సులోని నగరాలు గాలి నాణ్యత తగ్గి ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఢిల్లీ, ఉత్తర భారత నగరాల నుంచి విడుదలైన కాలుష్య కారకాలు గాలుల ద్వారా పాకిస్తాన్ పంజాబ్‌లోకి ప్రవేశించి.. లాహోర్‌లో గాలి నాణ్యత దిగజారేలా చేశాయి. దీంతో పాక్‌లోని పంజాబ్ ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టింది. అయితే దేశ రాజధాని ఢిల్లీతో పాటు కోల్‌కతాలోనూ గాలి నాణ్యత దారుణంగా పడిపోయింది.

...మిగతాది 2 లో



# కవిత గేమ్ ప్లాన్

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్
- బీసీ బంద్ కార్యక్రమంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత సరి కొత్త స్కెచ్ అమలు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 21:**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీలు రోడ్ల మీదికి వచ్చాయి. తెలంగాణ మొత్తాన్ని శనివారం బందుపెట్టాయి. పెట్రోల్ బంకులు ఓపెన్ చేసిన సరే రాజకీయ పార్టీలు ఊరుకోలేదు. రాళ్లతో, కర్రలతో దాడులు చేశాయి. కాంగ్రెస్ నుంచి మొదలు పెడితే కమ్యూనిస్టుల వరకు అందరు నాయకులు రోడ్లమీదకి వచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గులాబీ పార్టీ, కాంగ్రెస్, కమలం పార్టీ నాయకులు కొన్ని ప్రాంతాలలో పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. పరస్పరం కొట్టుకున్నారు. బీసీ బంద్ కార్యక్రమాన్ని తమ రాజకీయ ఉనికి కోసం ఉపయోగించుకున్నారు. ఊరందరిది ఒక దారి అయితే.. తనది మరొక దారి అన్నట్టుగా.. బీసీ బంద్ కార్యక్రమంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత సరికొత్త స్కెచ్ అమలు చేశారు. బీసీ బందులో జాగృతి కార్యకర్తలు విస్తృతంగా

...మిగతాది 2 లో

## కులమతాల రాజకీయం.. ప్రజాస్వామ్యానికి పెను శాపం..

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## పోలీసులది ఉద్యోగం కాదు..

సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. సీఆర్‌పీఎఫ్ దళాలు 1959 అక్టోబర్ 21న వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై జరిపిన పోరాటంలో 10 మంది భద్రతా సిబ్బంది దేశం కోసం అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతి ఏడాది ఇదే రోజు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి నుంచి మనం స్ఫూర్తి పొందాలన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 192 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, గంజాయి లాంటి బ్యాచ్‌లను అణచివేయడంలో పోలీసులు రాణిస్తున్నారు. వారి సంతోషాన్ని త్యాగం చేసి మరి పోలీసులు మన ప్రాణాలు కాపాడుతున్నారు. పెట్టుబడులకు రక్షణ ఉంటేనే పారిశ్రామికవేత్తలు వస్తారని, తద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ మైదానంలో మంగళవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. గూగుల్ రాకకు అదే కారణం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి పూర్తి భద్రత ఉంటుందన్న భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ముఖ్యమంత్రి అన్నారు. "శాంతిభద్రతలు అనే పునాదిపైనే అభివృద్ధి, సంక్షేమం ఆధారపడి ఉంటాయి. సమాజంలో అశాంతి, అలజడి ఉంటే ఏ ఒక్క పరిశ్రమా రాష్ట్రం వైపు చూడదు. అందుకే శాంతిభద్రతల విషయంలో నేను ఎప్పుడూ కఠినంగా ఉంటాను. ఆ నమ్మకంతోనే విశాఖపట్నంలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేస్తోంది. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. "1959 అక్టోబర్ 21న లఢఖ్‌లో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి 10 మంది జవాన్లు ప్రాణత్యాగం చేశారు. వారి స్ఫూర్తితోనే ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 192 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న పోలీసులు చేసేది కేవలం ఉద్యోగం కాదు, అదొక నిస్వార్థ సేవ. వారి త్యాగాలను స్మరించుకుంటూ స్ఫూర్తి పొందాలి" అని అన్నారు. సమాజంలో నేరాల స్వరూపం మారుతోందని, ముఖ్యంగా రాజకీయ ముసుగులో కొత్త తరహా నేరగాళ్లు పుట్టుకొస్తున్నారని చంద్రబాబు హెచ్చరించారు. "సమాజంలో అశాంతి సృష్టించి లబ్ధి పొందడమే లక్ష్యంగా కొందరు పనిచేస్తున్నారు. సీసీ కెమెరాల వల్ల నిజాలు బయటపడ్డాయి. కల్తీ మద్యం విషయంలోనూ ఇలాగే దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా సాగే వ్యక్తిత్వ హననం, అసత్య ప్రచారాలు పోలీసులకు పెను సవాలుగా మారాయని పేర్కొన్నారుమారుతున్నకాలానికి అనుగుణంగా పోలీసు శాఖను సాంకేతికంగా బలోపేతం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "నేరగాళ్లు అప్‌డేట్ అవుతుంటే, వారిని పట్టుకోవడానికి పోలీసులు మరింత అప్‌డేట్‌గా ఉండాలి. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 50 మీటర్లకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తుంది. డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్ వంటి టెక్నాలజీని వినియోగించి నేరాలను ఛేదిస్తున్నారు. అడవుల్లో గంజాయి తోటలను, ఎర్రచందనం స్మగ్లర్లను గుర్తించడానికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో ఏపీ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది" అని అభినందించారు. పోలీసు కుటుంబాలకు ప్రభుత్వ అండ పోలీసుల సంక్షేమానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పోలీసుల గౌరవం పెంచడంతో పాటు వారి కుటుంబ సంక్షేమ బాధ్యత మాది. పోలీసుల వైద్య సేవల కోసం 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేయాలని నిర్ణయించాం. పోలీసులకు ఒక సరెండర్ లీవ్‌ను రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిచేశాం. శాఖాపరమైన పదోన్నతులు కూడా సకాలంలో అందిస్తాం" అని హామీ ఇచ్చారు.

## కవిత గేమ్ ప్లాన్

పాల్గొన్నారు. కేంద్రానికి, రాష్ట్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో కేంద్ర, రాష్ట ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం కూడా చేశారు. జాగృతి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమంలో కవిత వేసిన మాస్టర్ ప్లాన్ వర్కౌట్ అయింది. ఎందుకంటే ఆ ఆందోళనలలో కల్వకుంట్ల కవిత పెద్ద కుమారుడు ఆదిత్య రావు పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని స్పష్టం చేయకముందే కొడుకును రంగంలోకి దించడం విశేషం. ఆదిత్య రావు విదేశాలలో చదువుకున్నాడు. ఇటీవల ఇండియాకు వచ్చాడు. ఆమధ్య కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్ళినప్పుడు కుటుంబానికి అండగా ఉన్నాడు. పలుమార్లు ఢిల్లీకి వెళ్లి తల్లిని పరామర్శించి వచ్చాడు. ఇప్పుడు ఏకంగా తల్లికి తోడుగా రోడ్డుమీదికి వచ్చాడు. తల్లి రాజకీయ పార్టీని ఏర్పాటు చేయకపోయినప్పటికీ.. తన వంతు బాధ్యతగా జాగృతి సంస్థ తరపున ఆందోళనలో పాల్గొన్నాడు. వాస్తవానికి జాగృతి కొంతకాలంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ లేదా సచివాలయంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోంది.

## అన్యాయానికి ప్రతీకారం..

అదీకాక ఈ దీపావళి వేళ దేశంలోని మారుమూల జిల్లాల్లో సైతం దీపాలు వెలిగించి పండగ చేసుకున్నారని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించామని.. అందువల్లే ఇది సాధ్యమైందని వివరించారు. చాలా మంది మాజీ తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసి.. రాజ్యాంగంపై నమ్మకంతో అభివృద్ధికి దోహదపడుతున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ..జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఒక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు. చమురు వినియోగాన్ని దాదాపు 10 శాతం తగ్గించాలని.. మెరుగైన ఆరోగ్యం కోసం యోగా చేయాలని ప్రజలకు ఆయన సూచించారు. ఇక దీపావళికి సరికొత్త అర్థాన్ని ప్రధాని మోదీ తెలిపారు. ఒక దీపం మరో దీపం వెలిగించినప్పుడు.. కాంతి మరింత బలంగా పెరుగుతుందన్నారు. ఈ దీపావళి పండగ సందర్భంగా సమాజంలో సామరస్యం, సహకారంతోపాటు సానుకూలతను విస్తరింప చేయాలని ప్రజలను ప్రధాని మోదీ కోరారు.

## ట్రంప్ కు వ్యతిరేకంగా..

అసహనానికి ప్రతిబింబంగా నిలిచాయి. 50 రాష్ట్రాల్లో సుమారు 2,500 ప్రదేశాల్లో జరిగిన ఈ ఆందోళనల్లో విస్తార ప్రజాభాగస్వామ్యం కనిపించింది. ట్రంప్ నిర్వహిస్తున్న పరిపాలన పునర్వ్యవస్థీకరణలో సామాజిక, లైంగిక, వలస అంశాలు ప్రధానాస్థానంలో నిలిచాయి. ట్రాన్స్ జెండర్ రక్షణల సడలింపులు, పౌరసత్వ నియమాల కొత్త ముసాయిదాలు, వలసదారుల సోదాలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'డోజ్' కమిటీ చర్యల ఫలితంగానే వేలాది ప్రభుత్వ ఉద్యోగులు తొలగించబడ్డారని మీడియా వర్గాలు చెబుతున్నాయి. జూన్ నెలలో వాషింగ్టన్‌లో జరిగిన సైనిక పరేడ్ నేపథ్యంతో ట్రంప్ విధానాలకు వ్యతిరేక నిరసనలు మరింత పెరిగాయి. లక్షలాది మంది రోడ్లపైకి వచ్చి 'ప్రజాస్వామ్యంలో రాజులు లేరు' అనే నినాదంతో గళమెత్తారు. సెనెట్ నేత చక్ షూమర్, కాంగ్రెస్ సభ్యుడు బెర్నీ సాండెర్స్‌లతోపాటు పలువురు రాజకీయనాయకులు, కార్యకర్తలు ఆందోళనల్లో పాల్గొన్నారు. ఇదిలా ఉంటే మూడు వారాలుగా ప్రభుత్వ షట్‌డౌన్ కొనసాగుతోంది. అనేక శాఖలు మూతపడడం, లక్షలమంది ఉద్యోగులు జీతాలు లేక ఇబ్బందులు పడటం దేశవ్యాప్తంగా అసహనాన్ని పెంచింది. పరిపాలన స్థబ్దతను ప్రజలు ట్రంప్ విధానాల నేరుగా ఫలితమని భావిస్తున్నారు. ఇదే అసంతృప్తి 'నో కింగ్స్' నిరసనలను మరింత వ్యాప్తి చేయడానికి దోహదమైంది. వైట్ హౌస్ ఎన్నడూ లేని విధంగా రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తోంది.

# కులమతాల రాజకీయం..
# ప్రజాస్వామ్యానికి పెను శాపం..

**ప్రస్తుతం భారతదేశంలో కులమత రాజకీయాలు జోరుగాఊపందు కుంటున్నాయి. ప్రతి కులానికి రిజర్వేషన్లు కావాలని, ప్రతి మతానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఒత్తిడి పెరుగుతుంది. ఇలాంటి దశలో ఈ దేశం ఎటువైపు పయనిస్తుంది అన్న విషయంపై "జయభేరి" ప్రతిష్ఠాత్మకంగా సంధిస్తున్న సమగ్ర రాజకీయ విశ్లేషణ సీనియర్ జర్నలిస్ట్ కదారి శ్రీనివాస్ కలం నుంచి జాలువారిన "కౌంటర్ విత్ కదారి శ్రీనివాస్" సమగ్ర రాజకీయ విశ్లేషణ చదవండి...**



✍ జయభేరి, హైదరాబాద్ :

ఈ దేశం ఏమైపోతే నాకేంటి? నా ఇల్లు భార్య పిల్లలు బాగుంటే చాలు! నా బ్యాంకు బ్యాలెన్స్ నిండితే చాలు? ఆస్తులు స్థిరాస్తులు పెరిగితే చాలు? అని అనుకునే రోజుల్లో భారతదేశంలో ప్రజలు రోజురోజుకీ ఎక్కువైపోతున్నారు. డబ్బు సమకూరినంత అందిన తర్వాత దాన్ని కాపాడుకోవడానికి రాజకీయంగా అధికారాన్ని దక్కించుకోవడానికి అదే డబ్బును వాడుతున్నారు. ప్రస్తుతం దేశ రాజకీయాల్లో ప్రజాస్వామ్యం పేరుకే గాని పూర్తిగా "నోటు లేనిదే ఓటు పడదు" అన్న నానుడి నిజమైపోతోంది. ఎలక్షన్స్ వచ్చాయి అంటే చాలు నెలరోజుల ముందు నుంచే నాయకుడు ఇంటిముందు అన్నం కోసం అర్రులు చాచే జనాలు లేకపోలేదు!? సాయంత్రం కాగానే బీరు బాటిల్ క్వార్టర్ సీసాకు ఆశపడని బ్రతుకు లేదు! అంటే ఆత్మ అభిమానం అడ్డొస్తుందో ఏమో తెలియదు కానీ ఇది నిజం... కార్పొరేటర్ గా గెలవాలంటే కోట్లు ఖర్చు పెట్టాలి!? ఎమ్మెల్యేగా రావాలంటే పదుల సంఖ్యలో కోట్లను ఖర్చు పెట్టాలి? ఇక మినిస్టర్ కొలువు కావాలంటే ఏకంగా కొండనే ఢీకొట్టాలి! ఇది కదా ప్రస్తుతం భారతదేశంలో రాజకీయం. రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి ప్రజల మద్దతును కూడగట్టుకోవాలన్నది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా లిఖించుకున్న లిఖిత రాజ్యాంగం. కానీ ఆ ప్రజా మద్దతును కూడగట్టుకునే విధానంలో చాలా మార్పు వచ్చిందనేది ఇక్కడ మనం చర్చించుకునే అంశం...

### రిజర్వేషన్ల గొడవ ఇప్పడే ఎందుకు వచ్చింది..!?

నిజానికి ప్రతి కులానికి ప్రతి మతానికి ఆయా వర్గాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్ కావాలన్నది ఇప్పుడున్న వాదన. నిజానికి అంబేద్కర్ రాజ్యాంగ రచనలు ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ను ఆయన కల్పించారు. ఎందుకంటే ఆర్థిక సామాజిక రాజకీయ విద్య వైద్య ఆరోగ్య సమానత్వపు హక్కుల లో ఒక భాగంగా బడుగు బలహీన వర్గాలు ఉన్నత కులాల వర్గాల వారికి సమానంగా ఎదగాలన్నది ఆనాడు ఆయన అనుకున్న ఆలోచన... కానీ రోజులు మారుతున్నాయి మనుషులు మారుతున్నారు. కొత్త రక్తం రాజకీయాల్లో తన్నుకువస్తుంది. అందుకనే పాత ఒక రోత కొత్త ఒక వింత అన్నట్టుగా రాజ్యాంగాన్ని మార్చి వేద్దాం అన్న కుట్రలు జరుగుతున్నాయి. నిజానికి అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఆవిష్కరించినప్పుడు పార్లమెంటులో ఘాటు వ్యాఖ్యలు కూడా చేశారు... ఈ రాజ్యాంగం మంచి వాళ్ల చేతుల్లో ఉంటే అది వజ్రాయుధంగా పనిచేస్తుంది. అదే చెడ్డవాళ్ళ చేతుల్లో గనక పడితే ప్రాణాంతకంగా మారుతుంది అని ఆయన చెప్పిన విధానాన్ని బట్టి చూస్తే ఆనాడే ఆయన రాజ్యాంగాన్ని తగలబెడతాను అని ఆవేశపూరితమైన వ్యాఖ్యలు చేశారు... అని అనలేదా అన్న మాటను చురకగా వాడుతూ ఉంటారు. రిజర్వేషన్లు అవసరమే లేదు రిజర్వేషన్ల పేరుతో మా అవకాశాలను దోచుకుంటున్నారు అని అనుకునే ఉన్నత వర్గం వారు ఈనాడు మాకు రిజర్వేషన్ కావాలి మా జనాభా నిష్పత్తి ప్రకారంగా మా వాటా పెరగాలి అని ఇవాళ ధర్నా చేస్తుండడం ఒక అందుకు అంబేద్కర్ దారిలో నడుస్తున్నారని సంతోష పడదాం... ఇవాళ బీసీ ఉద్యమం రిజర్వేషన్ల కోసం జరిగిన బంద్ లో భాగంగా భారీగా నష్టపోయింది ప్రజలే... ఎందుకంటే ప్రభుత్వం కూడా ప్రతిపక్షాలకు సపోర్టుగా నిలుస్తూ ఎన్నికలు ఉచిత వాగ్దానం చేశాం దాన్ని శాసనసభలో జీవో ద్వారా రూఢీ చేసుకున్న బిజెపి ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలి కానీ 42 శాతం బీసీలకు ఇవ్వడం బిజెపికి ఇష్టం లేదంటూ రాజకీయ పార్టీలు కేంద్ర పార్టీపై అకస్లు వెళ్లగక్కే ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో బాగానే రాజకీయ పాచికలు కదిపినప్పటికీ పూర్తిగా ప్రజల్లో విశ్వాసం కోల్పోతుంది...

### నేడు ఓసి రిజర్వేషన్ ఉద్యమం రాబోతుందా!?

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల ఉద్యమం సక్సెస్ కావడంతో ఓసి రిజర్వేషన్ ఉద్యమం కూడా పురుడు పోసుకుంటుంది. ఓసి ఉన్నత కులాల్లోని అనేకమంది పేదలు పేదలుగానే నిరుపేదలు గానే మిగిలిపోతున్నారని వారిని ఆర్థిక సామాజిక రాజకీయ రంగంలో ముందుకు తీసుకురావాలని ఈ ఉద్దేశంతో ఓసి ఉద్యమాన్ని కూడా నడుం బిగిస్తున్నట్టు సమాచారం.. ఇక ఇదే జరిగితే ప్రతి కులానికి రిజర్వేషన్లు పెంచుతూ పోతే ఈ దేశం ఎటువైపు పయనిస్తోంది అన్న సందేహం రాక మానదు. రిజర్వేషన్ల పేరుతో మానవ జీవన విధానంలో ఉచిత పథకాలకు అలవాటు పడి రిజర్వేషన్ల ద్వారా ఆదాయ మార్గాలను ఎంచుకుంటే ఈ సమాజానికి నాణ్యమైన చదువు నాణ్యమైన ఉద్యోగం నాణ్యమైన భవిష్యత్తు అందుతుందా? చదువుకుంటేనే బాగుపడతాం అని చెప్పిన బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా ఈ రిజర్వేషన్లు ప్రతి కులానికి వర్గానికి అవసరమా? ఉన్న రిజర్వేషన్లే తీసేయాలని చెప్పిన ఆనాడు అంబేద్కర్ ఈనాడు ఈ విభిన్న కులాలకు రిజర్వేషన్లు కావాలి అని ఆయన విగ్రహానికి దండలేసి సెల్యూట్ కొడుతుంటే అంబేద్కర్ చూస్తూ స్తూపంలా నిలబడి పోయాడే కానీ నిజంగా ఆయన బ్రతికే ఉంటే ఈ రిజర్వేషన్లను సమర్థించే వారా?

దేశం పూర్తిగా మనువాదుల చేతుల్లో నలిగిపోతున్న ఈ నేపథ్యంలో మతాలవారీగా కులాల వారీగా రిజర్వేషన్లను కావాలని ఉద్యమాలు చేస్తున్న నేటి సమాజంలో ఆనాడు అంబేద్కర్ కుల వాదాన్ని నిర్మూలించడానికి ఆయన నడుము కట్టి పెద్ద ఉద్యమాన్ని చేసి రాజకీయ పార్టీని కూడా పెట్టి ఆయన ఓటమిని కూడా చవిచూసి విజయాన్ని అందుకోవడానికి ఉన్నతమైన చదువు చదువుకొని రాజ్యాంగ రచనలు ముసాయిదా కమిటీ చైర్మన్గా ఆయన శ్రమను ధారపోసిన ఈ దేశం ఆయనను ఇంకా అవమానిస్తూ వస్తోంది. అంతేనా అంబేద్కర్ అసలు థర్డ్ క్లాస్ లోనే పాస్ అయ్యాడు అంటున్న అవివేకులు లేకపోలేదు... ఒక కులాన్ని నిర్మూలించాలి అని అనుకుంటే పొరపాటే కానీ ఆ కులం వెనక ఉన్న మతం



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

మనుషుల్లో మానవత్వాన్ని కూడా మరిపింపజేసేలా మతం రోజురోజుకీ విస్తరించిపోతూ మనుషులన్న రీతినే మరచిపోతున్న నేటి సభ్య సమాజంలో చదువుకున్న సంస్కారం రాజ్యాంగం కి లోబడి పని చేయాల్సిన అవసరం ఈ దేశ పౌరులకు ఎవరు నేర్పాలి? గురువులను కూడా అవహేళన చేసే నేటి సభ్య సమాజంలో రాజకీయాల్లోని స్వార్థపరుల రాజకీయాలకు ఈ యువత బలి పశువులుగా మారిపోవడం లేదా?

బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి అన్ని కులాల వారు సపోర్టుగా నిలిచారు అని అంటున్న కొంతమంది ఆలోచనలకు ఈ సమాధానం.. బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి కమ్యూనిస్టు పార్టీలు అధికార పార్టీ కాంగ్రెస్ మంద కృష్ణ మాదిగ ఇంకా మరికొన్ని కుల సంఘాలు కూడా వత్తాసు పలికాయి. దీనికి ఒక ఉదాహరణ చెప్పాలంటే రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్టుగా మారిపోతుంది ప్రజాస్వామ్యంలో రిజర్వేషన్ల పరిస్థితి... మందకృష్ణకు రిజర్వేషన్లు బీసీలకు కల్పించడం ద్వారా ఆయనకు వచ్చిన నష్టం ఏమీ లేదు... బీసీలకు 42 శాతం ఇచ్చిన ఈ రాష్ట్రం ఈ దేశం ఏమైపోయినా మద్దతు పలికిన నాయకులకు నష్టం ఏమీ జరగదు. కానీ ఈ దేశం గురించి ప్రజాస్వామ్యం గురించి రాజ్యాంగ పరిరక్షణ గురించి ఆలోచించిన ప్రతి ఒక్క భారతీయుడికి ఆవేదన కలుగుతుంది. ఈ రిజర్వేషన్లు ఒక కులానికి ఒక మతానికి ఒక వర్గానికి ఆపాదిస్తూ చేసే రిజర్వేషన్లు రేపటి భవిష్యత్తు ప్రజాస్వామ్యం ఎలా ఉండబోతుంది అని ఆలోచించుకుంటేనే ఆందోళనకరంగా కనిపిస్తోంది.

ఈనాడు బీసీ రిజర్వేషన్ల ఉద్యమం రేపు ఓసి రిజర్వేషన్ల ఉద్యమం ఇలాగే చెప్పుకుంటూ పోతే ఎస్టీలకు కూడా రిజర్వేషన్లు పెంచాలని అలాగే ఎస్సీ లో కూడా వర్గీకరణ జరగాలని చేస్తున్న ఈ ఉద్యమాలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పన్నిన కుట్టిన పన్నాగాలకు ఆయా రాష్ట్రాలు విలవిలలాడిపోతున్నాయి... ప్రజాస్వామ్యం మనుగడ పూర్తిగా దెబ్బతింటుంది.. ప్రజాస్వామ్యం కాస్త పెత్తందారీ వ్యవస్థగా మారిపోతే పూర్తిగా ఈ దేశం బానిస బతుకులు బతికే రీతిగా ఉన్నత వర్గాల చేతుల్లో బలి పశువులుగా మారిపోక తప్పదు.... రిజర్వేషన్ల పేరుతో ఒకరు వర్గీకరణ పేరుతో మరొకరు ఏకపక్ష నిర్ణయాలతో స్వార్థ రాజకీయ లాభాల కోసం ప్రయత్నిస్తూ రాష్ట్రాలని దేశాన్ని అల్లకల్లోలం చేస్తున్న ఆయా రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు కోసమే పని చేస్తున్నట్టుగా కనిపించడం లేదా..? ఇది ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుందా? ఇదేనా ప్రజాస్వామ్యం? ఇదేనా వ్యక్తి స్వాతంత్రం? ఇదేనా సమానత్వం? అంటూ ప్రతి ఒక్క యువత తమకు తామే ఆలోచించి స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలి. ఈ దేశం యువతది రేపటి తరానిది భవిష్యత్తుకు బంగారు బాట వేస్తే ఆ ఫలాలు కూడా మధురంగానే ఉంటాయి. కానీ రాజకీయ దుమారంలో కొట్టుకుపోతున్న యువత భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారిపోతుంది. దేశంలో ఎన్నో సమస్యలు కళ్ళముందు కనిపిస్తున్నప్పటికీ రాజకీయంగా వర్గీకరణ అంటూ మరికొందరు రిజర్వేషన్లు మాకు పెంచాలని ఇంకొందరు చేస్తున్న ఈ ఉద్యమాలు ప్రజలకు ఒక్క పూట కూడా అన్నం తినిపించలేని పరిస్థితికి దారి తీసే మార్గాలే... ఇకనైనా మారుద్దాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం... సమానత్వం ఎక్కడ కావాలో నిజాయితీగా నీతిగా ఆలోచిద్దాం... కులం మతం అంటూ హద్దులు గీసుకొని కొట్లాడే ఈ ఉద్యమాలు చరిత్రలో విజయాన్ని సాధించలేదు.

## అభివృద్ధిలో భాగం..

ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారు. గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం చెందారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారు. మూడు రోజుల కింద నిజామాబాద్ లో సిసిఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు. భర్త ప్రమోద్‌ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీ తో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ వెల్ఫేర్ నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం. 29.06.2008న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించాం. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణం. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నా. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘవిద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి. మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి. టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్. సాంకేతికత వినియోగంలో తెలంగాణ పోలీసులు అందరికంటే ముందంజలో ఉండటం మనకు గర్వకారణం. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం. ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో పని చేసిన అధికారుల కృషిని మా ప్రభుత్వం గుర్తించింది. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారధ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోంది. పోలీసు ఉద్యోగమంటే కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, VIP రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తుంటారు. ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది.

## పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి

దీపావళి వేడుకల్లో భాగంగా భారత్‌లో సంబురాలు చేసుకున్నారు. దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చారు. భారత్‌లో దీపావళి టపాసులు కాలిస్తే.. పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అత్యవసర చర్యలు తీసుకుంటోంది. భారత్‌లో విడుదలైన ఉద్గారాలు, కాలుష్య కారకాలు పాక్‌లోకి ప్రవేశించాయి. అనంతరం అక్కడి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని పాక్‌కు చెందిన ఓ వార్తా పత్రిక పేర్కొంది. దీంతో అక్కడ గాలి నాణ్యత దగజారడానికి కారణమయ్యాయి. మంగళవారం ఉదయం నాటికి లాహోర్‌లో గాలి నాణ్యత 266కు పడిపోయింది. దీంతో గాలి నాణ్యత అత్యంత దారుణంగా ఉన్న మూడో నగరంగా లాహోర్ నిలిచింది. గాలి నాణ్యత ఒక్కసారిగా క్షీణించడంతో పాక్ పంజాబ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎమర్జెన్సీ రెస్పాన్స్‌గా లాహోర్‌లోని ముఖ్య రహదారులపై యాంటీ స్మోగ్ గన్‌ల తిప్పింది. కాగా, కాలుష్య నియంత్రణ కోసం తొమ్మిది విభాగాలను ఏర్పాటు చేసింది పంజాబ్ ప్రభుత్వం. అంతేకాకుండా గాలిని కలుషితం చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గాలి గంటకు 4 నుంచి 7 కిలోమీటర్ల వేగంతో వీయడం వల్ల.. కలుషిత గాలి సరిహద్దులు దాటి.. పాక్‌లోని లాహోర్, ఫైసలాబాద్, గుజ్రాన్‌వాలా, సహివాల్, ముల్తాన్ వంటి నగరాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. పాకిస్తాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఈ వాయు కాలుష్యంతో మంత్రి ఔరంగజేబ్ స్పందించారు. ఈ పరిస్థితిని పెను పర్యావరణ సవాలుగా అభివర్ణించారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు పోలీస్ అమరవీరులకు అధ్యక్షుడు NVT సభ్యులతో కలిసి అమరుల పటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారని, భారత చైనా సరిహద్దులోని అక్షయ్ చిన్ ప్రాంతంలో 16 అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచి పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటి బుగ్గ అమర జవానుల త్యాగాలకు ప్రతికగా మన మధ్య నిలిచి ఉందని, దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటాము. 1959 అక్టోబర్ 21న డిఎస్పి కరణ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలాలు సియాచేన్ భూభాగ ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సిఆర్పి దళం ఆట స్ప్రింగ్ ప్రాంతంతో దీటుగా ఎదురోడ్డు పోరాడింది ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు అన్నారు. మీనాక్షి చౌరస్తా నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు పోలీస్ అమరవీరుల కు నివాళులర్పిస్తూ ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, ఆర్మీ శ్రీనయ్య, శేఖర్, SFI వెంకటేష్, కరాటే మాస్టర్స్ గోపి, చైతన్య, జమీర్, మధు, విజయ్, సంతోష్, సాత్విక్, గౌతం, అతిరామ్, భగవాన్, రాము విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.






# సమాజ అభివృద్ధికి ఐక్యతే మూలధనం

జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ నియోజకవర్గం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో, పీరజాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ యాదవ్ సంఘం అధ్యక్షులు బుచ్చి యాదవ్ ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి గుడి ప్రాంగణంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, మాజీ మ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రష్ యాదవ్ మాట్లాడుతూ... సమాజ అభివృద్ధికి ఐక్యతే మూలధనం. యాదవ్ సామాజిక సంఘాలు చేపడుతున్న ఈ విధమైన కార్యక్రమాలు మన మూలాలను గుర్తు చేస్తూనే, సమాజంలో సుస్థిర స్థానం ఏర్పరచడానికి దోహదపడతాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్, పీరజాదిగూడ మేయర్లు తోటకూర అజయ యాదవ్, అమర్ సింగ్, మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీరజాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీరజాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపురంలో పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో రక్తదానం

జయభేరి, వెంకటాపురం, అక్టోబర్ 21 :

అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అతిథి గృహం ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. పోలీస్ శాఖ, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, చేయూత సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించగా సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ డీఎస్పీ వెంకటకృష్ణ ప్రారంభించారు. రక్తదానంలో యువత ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. రక్తదానం మానవతా సేవలో ఒక గొప్ప కర్తవ్యం అని, గ్రామీణ ప్రాంతాల్లో రక్తదానం ప్రాధాన్యంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. రక్తదానం ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి అర్పించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ నరేష్, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, సీఆర్పీఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు, చేయూత సేవా సంస్థ సభ్యులు చిడెం రవికుమార్, చిడెం అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో సునీతమ్మ గెలుపు ఖాయం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- అంబేద్కర్ నగర్ లో మాగంటి సునీతమ్మ ప్రచారం
- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

జయభేరి, జూబ్లీహిల్స్ :



జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి సునీతమ్మ భారీ విజయం సాధిస్తారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం భాగంగా సోమాజిగూడ డివిజన్లోని అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన ఉపఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదేండ్లలో జూబ్లీహిల్స్ లో గోపన్న చేసిన అభివృద్ధి కనిపిస్తుంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పెద్దవాళ్లతో (దనవంతులతో) బేరసరాల కొరకు పేదవాళ్ళ ఇల్లు కూల్చుతున్నారని, పేదవాళ్ళని నిద్రపోనియడం లేదని వారు ఉండడానికి ఇల్లు లేకుండా హైడ్రో పేరుతో కూలగొడుతూ బతకనివ్వడం లేదని, కాంగ్రెస్ ని ఈ ఎన్నికల్లో ఓడిస్తే, హైడ్రా అనేది పేదవారి వద్దకు దరిచేరదని, మాగంటి సునీతమ్మను గెలిస్తే ప్రభుత్వం కళ్ళు తెరిచి పేదల జోలికి వెళ్ళదని అన్నారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి BRS పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, మహిపాల్ రెడ్డి, నాయకులు అప్పు ఖాన్, ప్రదీప్ చౌదరి, డివిజన్ అధ్యక్షులు భూత్ అధ్యక్షులు, ఇన్చార్జీలు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు స్వీట్ బాక్స్ పంపిణీ

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



జయభేరి, కాప్రా :

దీపావళి పండుగ సందర్భంగా హెచ్ బీ కాలనీ ఫేజ్ 1 బీఆర్ఎస్ నాయకులు దేవేందర్ కుమార్ పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన స్వీట్ బాక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులకు స్వీట్ బాక్స్ పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అంటూ దేవేందర్ కుమార్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫేజ్ 1 అధ్యక్షులు శివరాం ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్, చక్రవర్తి, పూస రమేష్, పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

తుర్కపల్లి, అక్టోబర్ 21:



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం కుమ్మర సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా దేవరుప్పల బాలయ్య, గౌరవ అధ్యక్షునిగా దేవరుప్పల రాములు, ఉపాధ్యక్షులుగా అల్లం దుర్గం సత్యనారాయణ, దేవరూపాల చిన్న ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా దేవరుప్పల శ్రీధర్, కోశాధికారిగా మల్లేష్, గౌరవ సలహాదారునుగా గోపాల్, ఎల్లయ్య లను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య, జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్తయ్య, ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్, గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు దేవరుప్పల పెద్ద రాములు, ఐలయ్య, శ్రీను, నరసింహులు, రాజు, ఆంజనేయులు, చిన్న ఎల్లయ్య, చిన్న శీను, నాగరాజు, భాస్కర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

# కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి



జయభేరి, ఉప్పల్ :

అమావాస్య సందర్భంగా ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దీపావళి పూజలు



జయభేరి, దేవరకొండ :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటీ వారు ప్రత్యేక దీపావళి పూజలు నిర్వహించినారు. ప్రతి ఒక్క కుటుంబంలో అంతా మంచి జరగాలని మంచి సంకల్పంతో ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ వారి శిష్య బృందం ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆరోగ్య సంఘం మహిళా సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# పరారీలో పందెం రాయుళ్లు

- 26 ద్విచక్ర వాహనాలు సంబంధిత నగదు స్వాధీనం

జయభేరి, వెంకటాపురం, అక్టోబర్ 21 :



వెంకటాపురం మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తిప్పాపురం అటవీ ప్రాంతంలో కోడిపందాల స్థావరాలపై సోమవారం పోలీసులు ఆకస్మిక దాడులను నిర్వహించారు. పోలీసులు రాకను పసిగట్టిన పందెం రాయుళ్లు ద్విచక్ర వాహనాలను సైతం వదిలివేసి హుటా హుటిన అడవుల్లోకి పరారయ్యారు. ఈ దాడుల్లో 26 ద్విచక్ర వాహనాలు, మూడు కోడిపుంజులు, ఎనిమిది కోడి కత్తులు, రూ.4 వేలనగదును స్వాధీనం చేసుకొని, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలు, వస్తువులను వెంకటాపురం పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ ముత్యం రమేష్ తెలిపారు. ఈ కార్యమంలో సబ్ఇన్స్పెక్టర్ తిరుపతి రావ్ వున్నారు.

# మానవత్వాన్ని చాటిన గ్రామం.. ఇటుకుల పహాడ్

- రెండు లక్షల 60 వేల రూపాయల విరాళాలు



జయభేరి, శాలిగౌరారం :

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలో గల ఇటుకుల పహాడ్ గ్రామానికి చెందిన పొన్నం పుష్పలత భర్త జోగయ్య ఇటీవల తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్ లో అడ్మిట్ అయిన విషయం అందరికి తెలిసిందే. వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా గ్రామస్తులు, వివిధ స్థాయిలలో ఉన్న వ్యక్తులు స్పందించి సహాయం చేయగా మొత్తం 2 లక్షల 60 వేల రూపాయలు జమ అయినాయి. అట్టి రూపాయలను పుష్పలతకి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందుబాటులో ఉన్న గ్రామ పెద్దల సమక్షంలో వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పుష్పలత కుటుంబ సభ్యులందరూ ముకుమ్మడిగా వారికి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. మంచి కార్యక్రమానికి స్వీకారం చుట్టిన గ్రామ పెద్దలకు, అందుకు సహకరించిన అన్ని స్థాయిల్లోని పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు గ్రామస్తులు.

# పోలీసుల కృషితోనే సమాజం సురక్షితం

జయభేరి, విశాఖపట్నం:

విశాఖ బీచ్రోడ్డులో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చి, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరులకు జిల్లా కలెక్టర్, సీపీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ.. 1929వ సంవత్సరం నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటూ వస్తున్నామని గుర్తుచేశారు. సమాజం సురక్షితం గా ఉంది అంటే పోలీసుల కృషి కారణమన్నారు.

# జడ్పీటీసీ దారుణ హత్య

జయభేరి, అల్లూరి:

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండల జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు దారుణ హత్యకు గురయ్యారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం పెదపేట వద్ద ఈ హత్య జరిగింది. భూ వివాదం నేపథ్యంలో జడ్పీటీసీపై కొందరు కత్తులతో దాడిచేసి హతమార్చినట్లు తెలుస్తోంది. రోలుగుంట మండలం చటర్జీపురం వద్ద నూకరాజుకు పది ఎకరాల పొలం ఉంది. భూమికి సంబంధించిన పట్టా ఆయన పేరు మీదే ఉంది. అయితే ఆ భూమిని గిరిజనులు సాగు చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ భూమి విషయంలో గిరిజనులకు, నూకరాజుకి మధ్య గొడవలు జరుగుతున్నాయి. గతంలో నూకరాజు మీద గిరిజనులు దాడి చేశారు. ఈ క్రమంలో నూకరాజు తన భూముల వద్దకు వెళ్లడంతో మరోసారి గిరిజనులతో వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం ఆయన హత్యకు గురయ్యారు. కొయ్యూరు జెడ్పీటీసీ వార నూకరాజు కుటుంబాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పరామర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను రక్షించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. అందుకే చిన్న చిన్న వివాదాలు నడుమ హత్యలకు దారి తీసే పరిస్థితులు వస్తున్నాయని.. రెండు వర్గాల మధ్య భూ తగాదా విషయంలో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం చేసిందన్నారు. దీనిపై రెండు వర్గాలపై బైండోవర్ చేసి చేతులు దులుపుకున్నారని.. ఈ కారణంగానే హత్య జరిగిందన్నారు.

# బీసీ ఉద్యమానికి అండగా...
# వ్యూహం రచిస్తున్న బీఆర్ఎస్

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 21:**




తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఆ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ. అయితే.. అప్పటి పేరు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్). ఇప్పుడది బీఆర్ఎస్. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ ప్రజలను ముందుండి నడిపించింది. చివరకు ప్రజల కలలు నెరవేరి స్వరాష్ట్ర కల సాకారమైంది. ఆ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి అప్రతిహతంగా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొన్నాళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్న గులాబీ శ్రేణులు తాజాగా బీసీ కోటా ఉద్యమం తెరమీదకు వచ్చిన తర్వాత మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నది. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించి వచ్చే ఎన్నికల్లో విజయానికి బాటలు వేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థుల సమస్యలు, కోల్పోతున్న నదీ జలాల హక్కుల వైఫల్యాలను తిరిగి ప్రజలకు వివరించాలని, తద్వారా మళ్లీ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నది. కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా ఉద్యమాల రూపంలో తిరిగి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణను రూపొందిస్తుంది. తద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని చూస్తున్నది.నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) ఆవిర్భావానికి కారణమైంది. ప్రజల ఆశలు, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే నినాదాలతో ప్రారంభమైన ఆ ఉద్యమం ఒక పార్టీని మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బీఆర్ఎస్ అధికారానికి దూరమైనా, ప్రజాఉద్యమాల ద్వారా మళ్లీ ప్రజల నాడిని తాకే ప్రయత్నం చేస్తోంది. దానికి బీసీ ఉద్యమం వేదిక కానున్నది. బీసీ ఉద్యమం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నది.రిజర్వేషన్, ప్రాతినిధ్యం, కుల గణన వంటి అంశాలపై బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తి ఒక కొత్త సామాజిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. ఈ పరిణామాలను సానుకూల దిశగా మల్చుచుకునే అవకాశం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వచ్చింది. గతంలో ఉద్యమాలను ముందుండి నడిపించిన అనుభవం బీఆర్ఎస్ పార్టీకి ఒక మార్గదర్శకంలా ఉపయోగపడుతుంది. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటం ద్వారా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ఏకం చేసింది. ఇప్పుడు బీసీల హక్కుల కోసం ఉద్యమం కూడా అదే వైఖరిని అవలంబించనున్నది.సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టాక బీసీ కోటా అమలుకు బిల్లు చేసింది. ఆ చట్ట సవరణ చేయడంలో బీజేపీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది. కోటా అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీసీలు భావిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో గందరగోళం, నిబంధనల అమలులో తడబాటు, రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం.. బీసీ వర్గాల్లో తీవ్రమైన అసంతృప్తి వచ్చింది. ఆ రెండు పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నది. మళ్లీ రాజకీయంగా పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గాల అసంతృప్తిని మద్దతుగా మార్చడం, ప్రజా సమస్యలను తన ప్రత్యేక గుర్తింపుగా ప్రజల ముందుకు తీసుకురావడమే ప్రధాన వ్యూహంగా అడుగులు వేస్తుందిస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉంది. ఈ అభిప్రాయం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నది. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల అమలుకు పలు ప్రయత్నాలు చేసింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపింది. తర్వాత పరిణామాల్లో కోటా అమలు పెండింగ్‌లో పడింది. ఆ పార్టీ మొదటి నుంచీ బీసీలకు ప్రాధాన్యమిస్తూ వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాతినిధ్యం కల్పించడం, బీసీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి నిర్ణయాలు బీసీల్లో ఆ పార్టీకి విశ్వసనీయతను పెంచాయి.బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చాక రాష్ట్రంలో మరోసారి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కులగణన, రిజర్వేషన్ పరిమితులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి నేపథ్యంలో బీసీ సమాజం తిరిగి బీఆర్ఎస్ వైపు చూడే అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కొత్త ఆయుధాలుగా మార్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి.గతంలో బీసీలకు ప్రత్యేక గుర్తింపు, పథకాలు, రాజకీయ అవకాశాలు ఇచ్చిన పార్టీగా బీఆర్ఎస్ తన బలాన్ని మళ్లీ గుర్తు చేయాలనే యత్నంలో ఉంది. బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం సామాజిక డిమాండ్ మాత్రమే కాకుండా బీఆర్ఎస్ రాజకీయ పునరుద్ధరణకు దారితీయగల అవకాశంగా మారింది. ఈ అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుతెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రస్తుతం ఒక స్పష్టమైన వ్యూహాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. కేవలం ఎన్నికల సమయం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకుని, పరిష్కారానికి గళమెత్తడం, సామాజిక ఉద్యమాలను పార్టీ బలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రజల ఆవేదనను సానుకూలంగా మార్చుకుంటూ మళ్లీ ప్రజల మద్దతు పొందే అవకాశాన్ని పెంచే ప్రయత్నం చేస్తుంది.దీంతోపాటు పాలక పక్షాల వైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్ని వర్గాల అసంతృప్తి బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతున్నాయి. ప్రజాఉద్యమాల నుంచి వచ్చిన సామాజిక చైతన్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని, కేడర్‌ను ఉత్సాహపరిచి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గులాబీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.



## వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 21:**

దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి స్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది" అని ఆయన అన్నారు.ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. "గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునీకీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.


## అర్ధరాత్రి పోస్టుమార్టం... తెల్లారేసరికి అంత్యక్రియలు పూర్తి




**జయభేరి, నిజామాబాద్, అక్టోబరు 21:**

నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడు రియాజ్ సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన సంగతి తెలిసిందే. అతడి అంత్యక్రియలు ఈ రోజు తెలవరాక ముందే పూర్తయ్యాయి. అర్ధరాత్రి 2 గంటల సమయంలో జిజిహెచ్ ఆసుపత్రి మార్చురీలో రియాజ్ మృత దేహానికి పోస్టుమార్టం జరిగింది. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మూడు గంటల ప్రాంతంలో బందోబస్తు నడుమ రియాజ్ మృతదేహం ఆసుపత్రి నుండి తరలించారు. అనంతరం మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించారు. దీంతో మంగళవారం తెల్లవారుజామున రియాజ్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.కాగా బైకులు, బుల్లెట్ వాహనాలను దొంగిలించడంలో రియాజ్ సిద్ధహస్తుడు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసులు. గత మూడేళ్లలో దాదాపు 40 కేసులు నమోదైనాయి. దొంగిలించిన వాహనాలకు ఇంజిన్ నంబర్లు మార్చి, మహారాష్ట్రలో వాహనాలు అమ్మి సొమ్ము చేసుకునే వాడు. మూడుసార్లు జైలుకు వెళ్లి బెయిలుపై తిరిగొచ్చిన రియాజ్ నేర చరిత్రను కొనసాగించాడు. ఈ క్రమంలో ఓ దొంగతనం కేసులో రియాజ్‌ను అక్టోబర్ 17న పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు యత్నించారు. స్టేషన్‌కు తరలిస్తుండగా కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడిచేసి పరారయ్యాడు. ఈ దాడిలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి మరణించాడు. దీనిని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర పోలీస్ విభాగం పరారీలో ఉన్న నిందితుడిని 2 రోజుల్లోనే జల్లెడ పట్టి పట్టుకున్నారు. అయితే అరెస్టు సమయంలో రియాజ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో అతడిని జీజీహెచ్ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో ఆస్పత్రి నుంచి తప్పించుకునేందుకు రియాజ్ ప్రయత్నించారు. పోలీసు సిబ్బందిపై దాడి చేసి వారి వద్ద ఆయుధాలు లాక్కునేందుకు యత్నించాడు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన కాల్పులు జరపగా.. రియాజ్ బుల్లెట్ గాయాలకు మృతి చెందాడు.అనంతరం జీజీహెచ్ దవాఖాన మార్చురీలో సోమవారం అర్ధరాత్రి రియాజ్ మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తయ్యింది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులకు అప్పగించడంతో వారు బోధన్ రోడ్డులోని స్మశాన వాటికలో తెల్లవారక ముందే మృతదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు.


## టీటీడీ ట్రస్ట్లకు భారీగా విరాళాలు




**జయభేరి, తిరుమల:**

గడిచిన 11 నెలల్లో రికార్డుస్థాయిలో టీటీడీ ట్రస్టులకు రూ.918.6 కోట్ల విరాళాలు వెల్లువెత్తాయి. ఆన్లైన్ ద్వారా రూ.579.38 కోట్ల విరాళాలు.. ఆఫ్లైన్ ద్వారా రూ.339.20 కోట్ల విరాళాలు అందాయి. అత్యధికంగా ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్కు రూ.338.8 కోట్ల విరాళాలు.. శ్రీవాణి ట్రస్ట్కు రూ.252.83 కోట్ల విరాళాలు వచ్చాయి. ఎస్వీ విద్యాదాన ట్రస్ట్కు రూ.33.47 కోట్ల విరాళాలు.. బర్డ్ ట్రస్ట్కు రూ.30.02 కోట్ల విరాళాలు, ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్కు రూ.20.46 కోట్ల విరాళాలు.. ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్కు రూ.13.87 కోట్లు, ఎస్వీబీసీకి రూ.6.29 కోట్ల విరాళాలు.. స్విమ్స్కు రూ.1.52 కోట్ల విరాళాలు వచ్చాయి.

## రూ.100 కోట్ల భూమి కబ్జా



- సర్కార్ భూమిపై కన్నేసిన 'కన్నింగ్ బ్రదర్స్'

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 21:**

హైదరాబాద్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులు సృష్టించారు. రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా.. టీడీఆర్ రూపంలో రూ.20 కోట్ల నష్టపరిహారం కూడా పొందారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలోని ఖాజాగూడ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులను సృష్టించి.. ఏకంగా రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా నష్టపరిహారం కింద టీడీఆర్ (బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులు) కూడా పొందిన భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ భూ ఆక్రమణ కుట్ర ఖాజాగూడలోని సర్వే నంబర్ 25, 27 లను కేంద్రంగా జరిగింది. సర్వే నం. 25లో సిరిగాని మల్లయ్యకు చెందిన 2.23 ఎకరాల (103 గుంటలు) పట్టా భూమిని 1990లో కర్ణకోట చంద్రమ్మ కొనుగోలు చేశారు. 2000 సంవత్సరంలో చంద్రమ్మ, ఆమె కుమారులు గోపాల్, శంకర్, అనంతరాజు ఆ స్థలాన్ని ఒక స్థిరాస్తి సంస్థకు విక్రయించారు. అయితే.. ఆ స్థలానికి పక్కనే ఉన్న సర్వే నం. 27లో ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసిన కర్ణకోట సోదరులు, తాము విక్రయించిన భూమి పరిమాణానికి సరిసమానంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తమ పేరుతో ఉన్నట్టుగా నకిలీ రికార్డులు సృష్టించారు. ఆ నకిలీ రికార్డులను ఉపయోగించి 2006లో ఆ స్థలాన్ని పీపీఆర్ యాదవ్, పీవీ రమణ యాదవ్, పీఎన్‌వీ వంశీధర్, ఎస్వీ సంజీవ రెడ్డిలకు విక్రయించారు. ఆ తర్వాత అందులోని కొంత భాగాన్ని (51 గుంటలు) వంశీధర్, సంజీవరెడ్డిల నుంచి తిరిగి ఆ ముగ్గురు సోదరులు కొనుగోలు చేశారు.ఆక్రమణదారుల దుశ్చర్య ఇక్కడితో ఆగలేదు. ఖాజాగూడ చెరువు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు అభివృద్ధి చేసిన 100 అడుగుల లింకు రోడ్డు ఈ ప్రభుత్వ భూమి మీదుగా వెళ్లింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా తీసుకుని కర్ణకోట సోదరులు తమ ఆధీనంలో ఉన్నట్లు సృష్టించిన ఈ ప్రభుత్వ భూమికి నష్టపరిహారం డిమాండ్ చేశారు. బల్దియా (జీహెచ్ఎంసీ) అధికారులు లింకు డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే వారికి అనుకూలంగా వ్యవహరించి 2,611 గజాల స్థలానికి దాదాపు రూ. 20 కోట్ల విలువైన టీడీఆర్‌ను మంజూరు చేశారు. రోడ్డు కోసం ఇచ్చిన భూమి మినహా, సర్వే నం. 27లో ఇంకా సుమారు 30 గుంటల ప్రభుత్వ భూమి మిగిలి ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఈ ఆక్రమణదారులు 2021లో ఈ భూమిని బ్లూ ఐరిష్ అనే సంస్థకు అప్పగించి అభివృద్ధి ఒప్పందం చేసుకున్నారు. తాజాగా ఈ నెల 1వ తేదీన కర్ణకోట సోదరులు, బ్లూ ఐరిష్ సంస్థ తిరిగి ఈ స్థలాన్ని బీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించాయి. ఆ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ వెంటనే రేకులతో కంచె ఏర్పాటు చేసి లోపల గదులు కూడా నిర్మించి పూర్తిస్థాయి కబ్జాకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ అక్రమాలపై ప్రభుత్వం, సంబంధిత రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- ఎక్కడా నీరు నిలవకుండా చర్యలు చేపడుతున్నాం.
- సాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 0877 2223 56776, 90008 22909.
- అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి.
- కమిషనర్ ఎన్.మౌర్య

**జయభేరి, తిరుపతి :**

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడనంతో నగరంలో కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. నగరంలో వర్షాలు కురుస్తుండడంతో నగరంలోని పలు ప్రాంతాలను మంగళవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించి, ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అల్ప పీడనంతో నగరంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. నగరంలో కేశవాయన గుంట, పూర్ హోమ్ వద్ద వర్షపు నీరు రోడ్లపై వచ్చినట్లు తెలియడంతో పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. డ్రైనేజి కాలువల ద్వారా నీరు వస్తున్న ప్రాంతాలను తమ సిబ్బంది పరిశీలించి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మ్యాన్ హోల్స్ ఓపెన్ చేసి నీరు సజావుగా వెళ్లేలా చేస్తున్నామని, ప్రజలు ఇటువంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాతబడిన భవనాల్లో ఎవ్వరూ ఉండకుండా, పునరావాస కేంద్రాలకు, లేదా బంధువుల ఇండ్లకు వెళ్లాలని తెలిపారు. చెట్లు పడిపోయే అవకాశం ఉన్నా, డ్రైనేజీ కాలువలు పొంగినా, ఇతర సాయం కొరకు కంట్రోల్ సెంటర్ ను సంప్రదించాలని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్లు 0877 2223 56776, 90008 22909 లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, స్మార్ట్ సిటీ ఈ ఈ రవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రమణ, ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

## ఒక్కో షాపుకు 400 దరఖాస్తులు

- 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 21:**



తెలంగాణ రాష్ట్రంలోని మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుదారులు పోటెత్తడంతో ఎక్సైజ్ శాఖకు ఊహించని ఆదాయం సమకూరింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం రెండు వేల ఆరు వందల ఇరవై మద్యం దుకాణాల కోసం 89,344 దరఖాస్తులు అందినట్లు అధికారులు ఆదివారం నాడు అధికారికంగా ప్రకటించారు. నిజానికి.. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారం నాటికే ముగియాల్సి ఉంది.ఆఖరు రోజున బీసీ రిజర్వేషన్ల కోసం ఓబిసి జేఏసీ బంద్‌కు పిలుపునివ్వడంతో.. దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గడువును పొడిగించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత సంవత్సరంలో కూడా చివరి రోజున దాదాపు యాభై వేల దరఖాస్తులు వచ్చిన విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్.. దరఖాస్తు గడువును ఈ నెల అక్టోబర్ 23వ తేదీ వరకు పెంచుతున్నట్లు తెలియజేశారు. మద్యం దుకాణాల నిర్వాహకుల ఎంపిక ఈ నెల అక్టోబర్ 27వ తేదీన లాటరీ పద్ధతిలో జరుగుతుందని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలోని మద్యం దుకాణాలకు విపరీతమైన గిరాకీ కనిపించింది. నగరంలోని ఆరు వందల పదిహేను దుకాణాల కోసం ఏకంగా ముప్పై ఒక్క వేల ఐదు వందల ముప్పై నాలుగు దరఖాస్తులు వచ్చాయి. శంషాబాద్ డివిజన్‌లో 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు, సరూర్ నగర్ డివిజన్‌లో 134 దుకాణాలకు ఏడు వేల ఐదు వందల తొంభై ఐదు దరఖాస్తులు అందాయి. ఇక ఖమ్మం, నల్గొండ, సంగారెడ్డి వంటి జిల్లా డివిజన్లలో కూడా ప్రతి దుకాణానికి సగటున ఇరవై ఐదు నుండి నలభై వరకు దరఖాస్తులు రావడం, ఈ వ్యాపారంలో ఉన్న అపారమైన లాభదాయకతను స్పష్టం చేస్తోంది. ఈ భారీ సంఖ్యలో అందిన దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రుసుముల రూపంలో వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది.

